ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.11.2024　　　　　　　　　　　సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయ సభలు ప్రతిపక్షాల నిరసనల మధ్య ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. గత మూడు నెలలుగా మినప, కంది పప్పుల రిటైల్ ధరలు తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వం పేర్కొంది.
3. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జార్ఖండ్ ముక్తి మోర్చ నేత హేమంత్ సోరెన్  ఈ రోజు 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.
4. బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను ఈ సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా మారనుంది.

---------------------------

**PAR-ADJOURNED**

పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఈ ఉదయం లోక్‌సభ సమావేశమైనప్పుడు, కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డిఎంకె ఇతరులతో సహా ప్రతిపక్ష పార్టీలు ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై చేసిన లంచం ఆరోపణలతో సహా వివిధ అంశాలపై గందరగోళం సృష్టించాయి. సభ్యులు నినాదాలు చేస్తూ వెల్ లోకి దూసుకెళ్లారు. స్పీకర్ ఓం బిర్లా సభ గౌరవాన్ని కాపాడాలని పదే

పదే విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తూ నినాదాలు చేస్తూనే ఉన్నారు. నిరసన తెలుపుతున్న సభ్యులను తిరిగి తమ స్థానాల్లోకి వెళ్లాలని స్పీకర్ కోరుతూ.. ప్రతిపక్ష సభ్యులు ముందస్తు ప్రణాళిక ప్రకారమే సభకు అంతరాయం కలిగిస్తున్నారని, దేశానికి సంబంధం లేని అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని అన్నారు. గందరగోళం మధ్య, స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అంతకుముందు, ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా, రవీంద్ర వసంతరావు చవాన్‌లు లోక్‌సభలో పార్లమెంటు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఉదయం రాజ్యసభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై చేసిన లంచం ఆరోపణలతో సహా వివిధ అంశాలపై 267 నిబంధన కింద చర్చ జరపాలని చైర్మన్ ను కోరారు. విపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. అనంతరం సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

-------------------------

**PAR-JOSHI**

లోక్‌సభ, రాజ్యసభలను అడ్డుకున్న ప్రతిపక్షాలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు ప్రశ్నించారు. పార్లమెంట్ వెలుపల జోషి మీడియాతో మాట్లాడుతూ.. స్పీకర్, చైర్మన్ అనుమతించిన అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**NSD**

------------------------

**LS- TUR**

గత మూడు నెలలుగా మినప, కంది పప్పుల రిటైల్ ధరలు తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి బీఎల్ వర్మ లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయం తెలిపారు. ఖరీఫ్ పంటల పరిస్థితి అనుకూలంగా ఉందని, పెసర, మినప వంటి స్వల్పకాలిక పంటల కోతలు పూర్తయ్యాయని, కంది కోతలు ఇప్పుడే ప్రారంభమయ్యాయని వివరించారు. అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఇందుకు దోహదపడ్డాయని, ఇది పప్పుల ధరలను తగ్గించడంలో సహాయపడుతుందని వర్మ పేర్కొన్నారు.

**NSD**

--------------------

**CENTRE- FERTILIZER**

డి-అమోనియం ఫాస్ఫేట్ (డిఎపి) ఎరువులను త్వరితగతిన సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది. స్థానిక లభ్యత పరిస్థితిని సమిక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వేలు ఎరువుల కంపెనీలతో సమన్వయ చర్చలు జరుపుతున్నామని రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పేర్కొంది. రబీ 2024-25 సీజన్‌లో అక్టోబర్, నవంబర్‌లలో 17 లక్షల టన్నులకు పైగా డీఏపీని పంపిణీ చేశామని తెలిపింది. అదనంగా దాదాపు 6.5 లక్షల టన్నుల దేశీయ ఉత్పత్తి రాష్ట్రాలకు అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ కృషి వల్ల ప్రస్తుత రబీ సీజన్‌కు మొత్తం 34.81 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీతో పాటు 55 లక్షల

మెట్రిక్ టన్నుల నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్ ఎరువులు కూడా సరఫరా అయ్యాయి. కాగా ప్రధాన సరఫరాదారుల నుండి తగ్గిన ఎగుమతులు ఎర్ర సముద్ర సంక్షోభం వంటి భౌగోళిక రాజకీయ అంశాలు DAP సరఫరాలను ప్రభావితం చేశాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------------

**JHARKHAND CM - SWEARING-IN**

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జార్ఖండ్ ముక్తి మోర్చ నేత హేమంత్ సోరెన్ ఈ రోజు ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. రాంచీలోని మొరహాబాదీ మైదానంలో సాయంత్రం 4 గంటలకు సోరెన్ తో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించనున్నారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు హాజరుకానున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్ తదితరులు హాజరకానున్నారు.

**NSD**

-----------------------------------

**NT. DEEP DEPRESSION**

బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా మారనుంది. ఈ నెల 30న తమిళనాడులోని కారైకల్ – మహాబలిపురం మధ్య తీరం దాటనుంది. తుపాను ప్రభావంతో చెన్నైలోని 4 జిల్లాల్లో అధికారులను

అప్రమత్తం చేశారు. తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరులో కుండపోతగా వాన కురుస్తోంది. నేటి నుంచి మూడు రోజుల పాటు కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో  అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ మూడు రోజులు మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే  అవకాశం ఉందని వివరించారు. ఈ నెల 30వ తేది వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని సూచించారు. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కి.మీ గరిష్టంగా 75 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు.  లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**NSD**

-------------------------------

**TELANGANA – COLD**

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కారణంగా తెలంగాణలో కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లా ఆర్లి, కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈ రోజు ఉదయం అత్యల్పంగా 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలంగాణలోని పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు.

**NSD**

--------------------------------

**TRUMP - GEN KELLOGG**

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ రష్యా, ఉక్రెయిన్ ప్రత్యేక ప్రతినిధిగా రిటైర్డ్ అమెరికన్ జనరల్ కీత్ కెలాగ్ ను నామినెట్ చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాలకు సంబంధించి అమెరికా అధ్యక్షుడికి  కెలాగ్ సహాయకుడిగా ఉంటారు. జాతీయ వైద్య సంస్థల బాధ్యతను భారత మూలాలున్న ఆర్థిక వేత్త డాక్టర్ జె. భట్టాచార్యకు అప్పగించారు.

**NSD**

-------------------------------

**ISRAEL-ICC APPEAL**

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గ్యాలెంట్లపై అంతర్జాతీయ నేర న్యాయ స్థానం జారీ చేసిన అరెస్టు వారెంట్లను రద్దు చేయాలని ఇజ్రాయెల్ విజ్ఞప్తి చేసింది. 2023 అక్టోబర్ 8 నుంచి 2024 మే 20 మధ్య యుద్ధ నేరాలకు పాల్పడ్డారంటూ వారిద్దరికి ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ఇటీవల అరెస్టు వారెంట్లు జారీ చేసింది. అయితే ఇవి తమకు వ్యతిరేకంగా ఏకపక్షంగా ఇచ్చిన వారెంట్లుగా ఇజ్రాయెల్ ఆరోపించింది. ఈ వారెంట్లను అమెరికా,. ఫ్రాన్స్ తోసిపుచ్చాయి. ఐసీసీలో ఇజ్రాయెల్ కు సభ్యత్వం లేనందున ఈ వారెంట్లు వర్తించవని ఫ్రాన్స్ తెలిపింది.

**NSD**

---------------------------

**HOCKEY-JN ASIA CUP**

ఈరోజు  మస్కట్‌లో జరిగే పురుషుల హాకి జూనియర్ ఆసియా కప్ 2024లో భారత జట్టు తమ రెండో మ్యాచ్‌లో జపాన్‌తో తలపడనుంది. శనివారం, భారత్ చైనీస్ తైపీతో, చివరి గ్రూప్-స్టేజ్ జట్టు ఆదివారం కొరియాతో తలపడుతుంది.

NSD

-----------------------------

**TRIPTI : PAWAN DPP 28.11.2024**

**PAR-ADJOURNED**

Both the Houses of Parliament have been adjourned till 12 Noon. When the Lok Sabha met this morning, opposition parties including Congress, Samajwadi Party, DMK and others created ruckus over various issues including alleged bribery charges against a prominent business group. Protesting members trooped into the well of the House, shouting slogans. Despite repeated appeals by Speaker Om Birla to maintain dignity and decorum of the House, Opposition members continued sloganeering, disrupting the proceedings. The Speaker asked the protesting members to go back to their seats and said the opposition members are disrupting the House in a pre-planned manner. He said, opposition parties are raising issues which are not concerned with the country. Amid pandemonium, Speaker Om Birla tried to run the Question Hour but in vain. Later, the Speaker adjourned the House till 12 Noon.

Earlier, Congress leader Priyanka Gandhi Vadra and Ravindra Vasantrao Chavan, who won the recently held bypolls, took oath as Members of Parliament in the Lok Sabha.

In the Rajya Sabha, when the House met this morning, Congress MP Pramod Tiwari urged the Chair to hold discussion under rule 267 on various issues including alleged bribery charges against a prominent business group. Chairman Jagdeep Dhankhar rejected the adjournment notices moved by the opposition parties. Later, he adjourned the House till 12 Noon.

<><><>

**PARLIAMENT TEAM/1152 HRS**

**TRIPTI : PAWAN DPP 28.11.2024**

**PAR-JOSHI**

Union Minister Pralhad Joshi today questioned the opposition parties for disrupting the Lok Sabha and the Rajya Sabha. Speaking to media at the Parliament House complex, Mr. Joshi said, the government is ready to hold discussion on the issues allowed by the Speaker and the Chairman.

**(S/B- PRALHAD JOSHI)**

<><><>

**PARLIAMENT TEAM/1154**

**SHUKLA MP-I 28.11.2024**

**CENTRE- FERTILIZER**

Centre is taking all necessary steps to ensure expeditious supply of Di-ammonium Phosphate (DAP) fertilizer and resolve the local availability issues. In a statement, the Ministry of Chemicals and Fertilizers said it is coordinating with state governments, railways, and fertilizer companies to resolve the situation. Despite global challenges, over 17 lakh tons of DAP were delivered to ports and distributed across states in October and November during the Rabi 2024-25 season. Additionally, nearly 6.5 lakh tons of domestic production were made available to states. Thanks to the government's efforts, a total of 34.81 lakh metric tons of DAP, along with more than 55 lakh metric tons of Nitrogen, Phosphorus, Potassium, and Sulphur (NPKS) fertilizers, have been supplied for the current Rabi season.

However, the Ministry noted that geopolitical factors, such as reduced exports from major suppliers and the Red Sea crisis, have impacted DAP supplies. India relies on imported DAP to meet the demand of its states.

**CB/Anand/mail/0358**

**SHUKLA :: ANJALI MP-I 28.11.2024**
**SHUKLA MP-II 28.11.2024**

**TRUMP - GEN KELLOGG**

US President-elect Donald Trump has announced the nomination of retired American general Keith Kellogg as special envoy to Russia and Ukraine. In a statement, Mr Trump said, General Keith Kellogg will serve as Assistant to the President and Special Envoy for Ukraine and Russia. Gen

Keith has led a distinguished Military and Business career, including serving in highly sensitive National Security roles in Mr Trump's first Administration.

Mr Trump has also selected Dr. Jay Bhattacharya, a Stanford physician, economist, and noted Covid lockdown critic, to lead the National Institutes of Health (NIH). Mr. Bhattacharya, was born in Kolkata and holds an MD and Ph.D. in economics from Stanford.

Meanwhile, several Trump administration nominees, including picks for UN ambassador and Environmental Protection Agency chief, have reported threats, including bomb scares. The FBI is investigating these incidents in coordination with law enforcement partners.

**MAYUR/NET/0648**

**TRIPTI DP-I**

**28.11.2024**

**ISRAEL-ICC APPEAL**

Israel has appealed to the International Criminal Court (ICC) to suspend arrest warrants against Prime Minister Benjamin Netanyahu and former Defense Minister Yoav Gallant, accused of war crimes during the 2023-2024 Gaza war. The arrest warrants allege crimes against humanity committed between October 8, 2023, and May 20, 2024.

Israel's government is contesting the ICC's jurisdiction and the legitimacy of the warrants, claiming bias against the country. While the U.S. and France have denounced the warrants, the U.K. and Canada have expressed willingness to enforce them. The French government has claimed that Benjamin Netanyahu has immunity from arrest warrants issued by the international criminal court for war crimes on the grounds that Israel is not an ICC member.

<<<>>> **MAYUR/NET/1057**

**SHUKLA :: ANJALI MP-I 28.11.2024**

**CYCLONE**

India Meteorological Department (IMD) has said that deep depression over Southwest Bay of Bengal will intensify into cyclonic storm Fengal during next 12 hours. IMD said, the cyclone will cross north Tamil Nadu-Puducherry coasts between Karaikal and Mahabalipuram around Saturday morning as a deep depression. More from our correspondent:

"The Met department has said that the system will continue to move north northwest wards and cross North Tamilnadu and Puducherry Coast between Karaikal and Mahabalipuram on the morning of 30th November as a deep depression with a wind speed of 50 to 60 kmph gusting upto 70 km per hour. An orange alert has been given to the Northern districts for the next few days. Chennai and suburban areas are experiencing a cool climate with light showers intermittently. Educational institutions are closed as a precautionary measure in coastal districts as the warning continues. Joy, Akashvani News, Chennai."

**JOY/CHENNAI/MAIL/0720**

**SHUKLA :: ANJALI MP-II 28.11.2024**

**DEEP DEPRESSION - SL**

Parts of Sri Lanka continue to remain under the impact of the adverse weather due to the deep depression in south west Bay of Bengal. As per met department in Sri Lanka the deep depression was located 100 km northeast of Trincomalee at around 2.30 a.m. today. The advisory stated that the storm is likely to moveslowly, north-northwestwards closer to the east coast of Sri Lanka and intensify further into a cyclonic storm today. Meanwhile the Sri Lanka Navy and Air Force rescue teams are engaged in relief operations to assist people affected by the adverse weather conditions. So far the death toll has reached 4 while 6 are still missing. The adverse weather has already impacted over 2.3 lakh people with more rains predicted over the next 24 hours.

**Dr. Ahmed Muyeen Farooqi/Colombo/Mail/0746**

**TRIPTI DP-II 28.11.2024**

**HOCKEY-JN ASIA CUP**

In Men’s Junior Asia Cup 2024, Indian team will face Japan in their second match at Muscat in Oman today.

On Saturday, India face Chinese Taipei and in the final group-stage encounter the team take on Korea on Sunday.

**<><><>AISHWARYA/NET/1215**

**BAIG:SUSHMA NP-I**

**27.11.2024**

**LS- TUR**

The government has stated that the retail prices of Tur and Urad pulses have either declined or remained stable over the past three months. Union Minister of State for Consumer Affairs, Food and Public Distribution, BL Verma made this statement in a written reply to a question in the Lok Sabha. He explained that the condition of Kharif crops is favourable, with harvesting completed for short-duration crops such as Moong and Urad, while the harvesting of Tur has just begun.

Mr. Verma noted that favourable weather conditions have contributed to maintaining a smooth supply chain, which is expected to help moderate pulse prices. He also informed that the government has converted part of its buffer stock of pulses into dals for retail sale under the Bharat Dal brand, ensuring affordable prices for consumers.

The Minister also mentioned that the government has implemented pre-registration of farmers for the assured procurement of Tur and Urad under the Price Support Scheme and the Price Stabilization Fund components of the PM-AASHA scheme. As of the 22nd of this month, a total of 10.66 lakh farmers have been registered by the the National Cooperative Consumers Federation (NCCF) and the National Agricultural Cooperative Marketing Federation (NAFED).

<><> Anand 2258